


APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




సంపుటి :9 సంచిక : 198 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 23-12-2022 శుక్రవారం పేజీలు :4 వెల : రూ.3/-







# అలసత్వం వద్దు.. మాస్కులు ధరించండి.. టెస్టులు పెంచండి: మోదీ



**ఢిల్లీ :** చైనా సహా ప్రపంచంలోని పలు దేశాల్లో కరోనా కేసులు మరోసారి భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మన దేశంలో సన్నద్ధతపై ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశంలో కరోనా కేసులపై ప్రస్తుతం కొనసాగుతున్న నిఘాను (ముఖ్యంగా విమానాశ్రయాల్లో) మరింత మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. కొవిడ్ నిబంధనలు పాటించడంలో అలసత్వం ప్రదర్శించకుండా మాస్కులు ధరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా జీనోమ్ సీక్వెన్సింగ్‌పై దృష్టిపెట్టి కొత్త వేరియంట్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. దేశంలో కరోనా పరిస్థితి, ఆస్పత్రుల్లో మౌలికవసతుల సన్నద్ధత, లాజిస్టిక్స్, వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ తదితర అంశాలపై ప్రధాని మోదీ అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. కరోనా ఇంకా అంతం కాలేదని.. రద్దీగా ఉండే ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. న్యూ ఇయర్ వేడుకలు, పండుగ సీజన్ నేపథ్యంలో మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. దేశవ్యాప్తంగా ఆస్పత్రుల్లో ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్లు, పడకలు అందుబాటులో ఉండేలా చూడాలని.. ఆయా ఆస్పత్రుల్లో మౌలిక వసతులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కొవిడ్ చికిత్సకు అవసరమైన ఔషధాలు, మందుల లభ్యతతో పాటు వాటి ధరలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రికాషన్ డోసులు పెంచడంపై దృష్టిసారించాలని సూచించారు. టెస్టుల సంఖ్యహొహొభారీగా పెంచాలని, తద్వారా జీనోమిక్ సీక్వెన్సింగ్ ప్రక్రియను చేపట్టాలని అధికారులకు ఆదేశించినట్టు పీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. ఆయా రాష్ట్రాలు రోజువారీగా వచ్చిన పాజిటివ్ కేసుల శాంపిళ్లను జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబ్‌లకు పంపాలని సూచించారు. తద్వారా సకాలంలో కొత్త వేరియంట్లను గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు.

వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్య కార్యదర్శి రాజేశ్ భూషన్, నీతి ఆయోగ్ (ఆరోగ్యం) సభ్యుడు వీకేపాల్.. ప్రపంచ దేశాల్లో కరోనా కేసులు పెరుగుదల అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. మన దేశంలో కరోనా కేసులు సంఖ్య స్థిరంగా తగ్గుముఖం పడుతున్న అంశాన్ని మోదీకి వివరించారు. రోజువారీ కేసుల సంఖ్య సగటున 153 వస్తుండగా.. వీక్లీ పాజిటివిటీ రేటు 0.14శాతంగా ఉందని పేర్కొన్నారు. గత ఆరు వారాలుగా ప్రపంచంలో సగటున రోజుకు నమోదవుతున్న కేసుల సంఖ్య 5.9లక్షలుగా ఉందని వివరించారు. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, సమాచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్, ఆరోగ్య శాఖ సహాయమంత్రి భారతి ప్రవీణ్ పవార్, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే శర్మ, నీతి ఆయోగ్ సీఈవో పరమేశ్వరన్ అయ్యర్, నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) వీకే పాల్, కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, పీఎంవో సలహాదారు అమిత్ ఖారే, హోంశాఖ కార్యదర్శి ఏకే భల్లా, ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషన్ సహా పలువురు పాల్గొన్నారు.

## రుషికొండ తవ్వకాలపై ఐదుగురు కేంద్ర అధికారులతో కమిటీ: హైకోర్టు ఆదేశం

**అమరావతి :** విశాఖలోని రుషికొండపై అనుమతులకు మించి తవ్వకాలు జరుపుతున్నారని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. కొండపై తవ్వకాలు, నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ వేయాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖను హైకోర్టు ఆదేశించింది. జనవరి 31లోపు తవ్వకాలు, నిర్మాణాలపై పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను తమకు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఐదుగురు కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన వారినే నియమించాలని స్పష్టం చేసింది. రాష్ట్రానికి చెందిన అధికారులను కమిటీ నుంచి తొలగించాలని సూచించింది.




తదుపరి విచారణను వాయిదా వేసింది.

విశాఖ జిల్లా రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్నారని విశాఖ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, జనసేన నేత మూర్తి యాదవ్ పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై విచారించిన ధర్మాసనం క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీని నియమించాలని ఆదేశించింది. అయితే, ఆ కమిటీలో ముగ్గురు రాష్ట్రానికి చెందిన అధికారులు ఉండటంపై పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. తాజాగా పిల్‌పై విచారించి నూతన కమిటీని నియమించాలని న్యాయస్థానం ఆదేశించింది.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష షెడ్యూల్ విడుదల

**గువహటి :** దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి ఏటా నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. ఈ పరీక్షను జూన్ 4న నిర్వహించనున్నట్టు ఐఐటీ గువాహటి వెల్లడించింది. జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఏప్రిల్ 30 నుంచి మే 4 వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. రిజిస్టర్ అయిన అభ్యర్థులు మే 5వరకు ఫీజు చెల్లించేందుకు గడువు ఇచ్చింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో రెండు పేపర్లు ఉండగా.. ఒక్కోక్కటి మూడు గంటల వ్యవధి ఉంటుంది. పేపర్-1 ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకుబీ పేపర్-2 మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరగనుంది. రెండు పేపర్లూ రాయడం తప్పనిసరి.

ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించినప్పటికీ ఈ పరీక్ష తేదీలో ఎలాంటి మార్పు ఉండదని ఐఐటీ గువాహటి పేర్కొంది. విదేశాల్లో ఉన్న విద్యార్థులైతే ఏప్రిల్ 24 నుంచి మే 4వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. పరీక్ష ఫీజు చెల్లించేందుకు మే 5వ తేదీ వరకు వెసులుబాటు కల్పించింది. మే 29 నుంచి జూన్ 4 వరకు అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్‌కు అవకాశం ఉంటుందని తెలిపింది. 2023 ఏడాదికి గాను ఐఐటీ గువాహటి ఈ పరీక్ష నిర్వహిస్తుండటంతో ప్రత్యేక బ్రోచర్‌ను విడుదల చేసింది.

మరోవైపు, జేఈఈ మెయిన్ పరీక్ష-2023 పరీక్ష తేదీలను ఇప్పటికే ఎన్‌టీ విడుదల చేసిన విషయం తెలిసిందే. తొలి సెషన్‌ను జనవరి 24, 25, 27, 29, 29, 30, 31 తేదీల్లో నిర్వహించనుండగా.. రెండో సెషన్ ఏప్రిల్ 6 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్టు పేర్కొంది.

## కొవిడ్ విజృంభిస్తోంది.. తస్మాత్ జాగ్రత్త: భారత వైద్యమండలి

**ఢిల్లీ :** కరోనా వ్యాప్తి మరోసారి కలకలం సృష్టిస్తోంది. పొరుగుదేశం చైనా లో వేగంగా వ్యాప్తి చెందుతున్న బీఎఫ్7 రకానికి చెందిన ఒమిక్రాన్ కేసులు భారత్‌లోనూ నమోదు కావడంతో భారత వైద్యమండలి ప్రజల్ని అప్రమత్తం చేసింది. కొవిడ్ నియంత్రణ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని కోరింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్కు ను కచ్చితంగా ఉపయోగించాలని, భౌతిక దూరాన్ని పాటించాలని, ఎప్పటికప్పుడు సబ్బుతో చేతులు కడుక్కోవాలని కోరుతూ ప్రకటన విడుదల చేసింది. శానిటైజర్ ఉపయోగించాలని చెప్పింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ లోక్‌సభలో మాట్లాడుతూ.. భారత్‌లో కొవిడ్ కేసుల పెరుగుదలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచిందని చెప్పిన గంటల వ్యవధిలోనే ఐఎంఏ ఈ ప్రకటన జారీ చేయడం గమనార్హం. మరోవైపు అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ర్యాండమ్‌గా నమూనాలను సేకరించి, పరీక్షించాలని మాండవీయ ఆదేశించిన నేపథ్యంలో ఆ ప్రక్రియ కూడా ఇవాళ్టి ఉదయం నుంచి ప్రారంభమైంది.



వీలైనంత వరకు ప్రజలు జనసమూహాలకు దూరంగా ఉండాలని, వివాహాలు, రాజకీయ, సామాజిక సమావేశాలను వాయిదా వేసుకోవడం మంచిదని ఐఎంఏ సూచించింది. అత్యవసరమైతే తప్ప, సాధ్యమైనంత వరకు అంతర్జాతీయ ప్రయాణాలు చేయొద్దని ప్రజలను కోరింది. జ్వరం, గొంతు నొప్పి, జలుబు, విరేచనాలు తదితర సమస్యలేమైనా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరింది. కొవిడ్ ప్రికాషనరీ డోసు (ముందస్తు డోసు)ను వీలైనంత తొందరగా తీసుకోవాలని సూచించింది." వివిధ దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న తరుణంలో ప్రజలను భారత వైద్యమండలి అప్రమత్తం చేస్తోంది. తక్షణమే కొవిడ్ నిబంధనలు పాటించాలని ప్రజల్ని కోరుతోంది. గడిచిన 24 గంటల్లో అమెరికా, జపాన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్, బ్రెజిల్ తదితర దేశాల్లో 5.37లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయి. భారత్‌లోనూ 145 కొత్తగా కేసులను గుర్తించారు. ఇందులో 4 కేసులు చైనాలో భయాందోళనలు సృష్టిస్తున్న బీఎఫ్7 రకానికి చెందినవి" అని ఐఎంఏ ప్రకటనలో పేర్కొంది.

2021 నాటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్ని కేంద్రాన్ని కోరింది. అత్యవసర ఔషధాలు, ఆక్సిజన్, అంబులెన్స్ సర్వీసులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్రాల ఆరోగ్యశాఖ మంత్రులు, సంబంధిత విభాగాలను అప్రమత్తం చేసింది. ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఐఎంఏ తన ప్రకటనలో పేర్కొంది. మరోవైపు చైనా నుంచి వచ్చే ప్రయాణికులు వారం రోజుల పాటు క్వారంటైన్‌లో ఉండేలా కేంద్ర చర్యలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

## చైనాలో పరిస్థితిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన..

**చైనా :** చైనాలో కొవిడ్ కేసులు వెల్లువెత్తడంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనోమ్ ప్రతి వారం నిర్వహించే మీడియా సమావేశంలోహొమాట్లాడుతూ "చైనాలో కొవిడ్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోందని వస్తున్న నివేదికలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన చెందుతోంది. వ్యాధి బారిన పడే అవకాశాలున్న వారిని గుర్తించి వారికి టీకాలు ఇచ్చేందుకు చైనా తీసుకొనే చర్యలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సాయం చేస్తుంది. క్లీనికల్ కేర్, ఆరోగ్య వ్యవస్థల రక్షణకు మా మద్దతు కొనసాగుతుంది" అని పేర్కొన్నారు. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎమర్జెన్సీస్ విభాగం చీఫ్ మైఖెల్ ర్యాన్ మాట్లాడుతూ "అత్యంత వేగంగా వ్యాపించే వైరస్‌ను ప్రజా వైద్య సౌకర్యాలు, సామాజిక నియంత్రణతో అడ్డుకోవడం కష్టమని కొన్ని వారాల ముందే చెప్పాము. చాలా ప్రపంచ దేశాలు మిశ్రమ వ్యూహానికి మారాయి. ఒమిక్రాన్ ప్రభావం నుంచి తప్పించుకొనే వ్యూహం వ్యాక్సిన్లు మాత్రమే" అని తెలిపారు.




కఠిన కొవిడ్ ఆంక్షలను సడలించిన చైనాలో మహమ్మారి వేగంగా వ్యాపిస్తోంది. బ్రిటన్‌కు చెందిన సైన్స్ ఇన్ఫర్మేషన్ అండ్ అనలిటిక్స్ కంపెనీ 'ఎయిర్‌ఫినిటీ' విశ్లేషణను ఉటంకిస్తూ గతవారం 'ది లాన్సెట్'లో ప్రచురితమైన కథనం మేరకు చైనాలో నిబంధనలను సడలించిన తర్వాత 13లక్షల నుంచి 21లక్షల మంది వరకు మృత్యువాత పడే అవకాశం ఉంది. అయితే, మృతుల సంఖ్యకు సంబంధించిన అంచనాలు.. వయోధికులు, దుర్బల పరిస్థితుల్లో ఉన్నవారికి సరైన సమయంలో టీకాలు వేయడం, యాంటీవైరల్స్ లభ్యత తదితర అంశాలపై ఆధారపడి ఉంటాయని 'లాన్సెట్' పేర్కొంది. నిబంధనలను సడలించిన అనంతరం వచ్చే కరోనా వేవ్‌లో చైనా జనాభాలో 60% (దాదాపు 84 కోట్లు) మంది మహమ్మారి బారినపడే అవకాశం ఉందని 'చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఫెంగ్ ఝిజియాన్ అంచనా వేసినట్లు తెలిపింది.

## చైనాలో తీవ్రరూపం దాల్చిన కరోనా

**చైనా :** జీరో కొవిడ్ విధానానికి స్వస్తి పలికిన చైనాలో కరోనా కేసులు వెల్లువలా వచ్చిపడుతున్నాయి. అయితే, ముున్ముందు అక్కడ పరిస్థితి తీవ్ర రూపం దాల్చబోతోందంటూ అధ్యయనాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో రోజుకు 10 లక్షల కేసులు.. 5 వేల చొప్పున మరణాలు నమోదయ్యే అవకాశం ఉందని తాజాగా అధ్యయనం ఒకటి పేర్కొంది. రానున్న రోజుల్లో అక్కడి పరిస్థితులు తీవ్రంగా మారబోతున్నాయని లండన్‌కు చెందిన ఎయిర్‌ఫినిటీ లిమిటెడ్ తన అంచనాలను వెలువరించింది.



చైనాలో ప్రస్తుతం ఒమిక్రాన్ సబ్ వేరియంట్ కోరలు చాస్తోంది. ఈ వేవ్ ద్వారా జనవరి నెలలో రోజుకు గరిష్ఠంగా 37లక్షల కేసులు వచ్చే అవకాశం ఉందని ఎయిర్‌ఫినిటీ సంస్థ అంచనా వేసింది. మార్చిలో మరోసారి కొవిడ్ పీక్ దశకు చేరుకుంటుందని, ఆ సమయంలో 42 లక్షల కేసులు వెలువడే అవకాశం ఉందని తెలిపింది. చైనా కొవిడ్ కేసులు, మరణాలకు సంబంధించి రాష్ట్రాల స్థాయిలో వచ్చిన డేటాకు, అధికారికంగా వెలువరిస్తున్న డేటా మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉందని ఎయిర్‌ఫినిటీ ఆరోపించింది. చైనాలో బుధవారం కేవలం 2,996 కేసులు మాత్రమే వచ్చాయని, డిసెంబర్ నెలలో ఇప్పటి వరకు 10 కంటే తక్కువ మరణాలు సంభవించినట్లు చైనా అధికారికంగా పేర్కొందని తెలిపింది.

వాస్తవానికి చైనా ఆస్పత్రులు, శ్మశాన వాటికల వద్ద పరిస్థితులకు దారుణంగా ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే మాస్ టెస్టింగ్ బూత్‌లను చైనా నిలిపివేసిందని, దీంతో చాలా మంది ఇంటి వద్దే కరోనా టెస్టులు చేసుకుంటున్నారని ఎయిర్‌ఫినిటీ తెలిపింది. కరోనా మరణంగా పేర్కొనేందుకు ఉన్న నిర్వచనాన్ని సైతం చైనా మార్చివేసిందని పేర్కొంది. దీంతో వాస్తవంగా ఎన్ని కేసులు, మరణాలు సంభవిస్తున్నాయనేది తెలీడం లేదని సదరు సంస్థ తెలిపింది. మరణాలను తక్కువ చేసి చూపే ప్రయత్నం ఇది అని ఎయిర్‌ఫినిటీ వ్యాక్సిన్, ఎపిడమాలజీ హెడ్ లూయిస్ బ్లెయిర్ పేర్కొన్నారు. ఒమిక్రాన్ కారణంగా ఈ ఏడాది జనవరిలో ఒమిక్రాన్ వేరియంట్ కారణంగా అమెరికాలో రోజువారీ కేసుల సంఖ్య 14 లక్షలుగా నమోదు కాగా.. ప్రపంచవ్యాప్తంగా ఈ సంఖ్య 4 లక్షలుగా ఉందని ఆయన తెలిపారు.

# మళ్ళీ ప్రమాదఘంటికలు

ఒకరికి తెద్దునా... ఇద్దరికి తెద్దునా... అందరికీ తెద్దునా అని జనవ్యవహారం. చైనా తప్పిదాలతో కరోనా మళ్ళీ దేశదేశాల్లో కోరలు సాచే ప్రమాదం కనిపిస్తోంది. నిన్నటి దాకా కఠిన నిబంధనలు, లాక్‌డౌన్లు, సామూహిక పరీక్షలతో జీరో–కోవిడ్ విధానాన్ని అనుసరించిన చైనా గత నెలలో జనా గ్రహంతో హఠాత్తుగా ఆంక్షలు సడలించేసరికి పరిస్థితి అతలాకుతలమైంది. కేసులు, మరణాలు ఒక్కసారిగా పెరిగి, ఆస్పత్రులు చేతులెత్తేశాయి. ఫార్మసీల్లో మందులు ఖాళీ. శవాల గుట్టలతో శ్మశా నాల్లో తీరిక లేని పని.

జపాన్, అమెరికా, కొరియా, బ్రెజిల్‌లోనూ కేసులు ఉన్నట్టుండి పెరుగుతుండ డంతో, భారత్ అప్రమత్తమైంది. కరోనా పాజిటివ్ నమూనాలకు జీనోమ్ సీక్వెన్సింగ్ జరిపి, కొత్త వేరియంట్లపై కన్నేయాలని భారత సర్కార్ ఆదేశించడం సరైన చర్య. ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి సమీక్షాసమావేశంతో అప్రమత్తత బావుంది. కాకపోతే, 80 కోట్ల చైనీయులకు కొత్తగా కరోనా సోకే ముప్పు, లక్షలాది మరణాల అంచనా, భారత్‌లో కరోనా చాటు రాజకీయాలే ఆందోళనకరం.హా

కరోనా విషయంలో ప్రపంచంలో ప్రతి ఒక్కరూ సురక్షితం కానంత వరకు, ఏ ఒక్కరూ సురక్షితం కానట్టే. ఏ ఒక్కరు అజాగ్రత్తగా ఉన్నా, ఇట్టే వ్యాపించే ఈ మహమ్మారితో ప్రతి ఒక్కరికీ ముప్పే. ఇది రెండేళ్ళుగా వైద్యనిపుణులు ఘోషిస్తున్న మాట. కానీ, చైనా మూర?త్వం ఇవాళ మిగతా ప్రపంచానికి శాపమైంది. కరోనా నియంత్రణలో పాశ్చాత్య ప్రపంచం కన్నా తామే గొప్ప అని చైనా చెప్పుకుంటూ వచ్చింది. పొరుగున భారత్ సహా ప్రజాస్వామ్య ప్రపంచమంతా అనుసరిస్తున్న పద్ధతులకు భిన్నంగా లోపభూయిష్ఠ 'జీరో–కోవిడ్' విధానాన్ని చైనీయులపై బలవంతాన రుద్దింది.

తొలినాళ్ళలో అది ఫలితమిచ్చినా, టీకాలతో, లాక్‌డౌన్లు ఎత్తేసి జీవనం సాగించడమే ప్రత్యామ్నా యమని ప్రజలకు వివరించడం నిరంకుశ సర్కారుకు కష్టమైపోయింది. తీరా ప్రత్యామ్నాయ వ్యూహం కానీ, క్రమంగా సాధారణ పరిస్థితి తేవడం కానీ చేయక ఒక్కసారిగా ఆంక్షల గేట్లు ఎత్తేయడం ఘోర తప్పిదమైంది. ఒక్క నెలలో 10 లక్షల పైగా కేసులు బయటపడ్డాయి. మూడేళ్ళ క్రితం ప్రపంచానికి కరోనాను అంటించినట్టు ఆరోపణలు ఎదుర్కొన్న చైనా నేటికీ ఆ మహమ్మారి నుంచి బయటకు రాలేకపోవడం విధి వైచిత్రి.

ఈ దుఃస్థితికి స్వయంకృతాపరాధాలే కారణం. అతి జాతీయవాదంతో దేశీయంగా తయారైన టీకాలనే చైనా వాడడం, తీరా అవి సమర్థంగా పనిచేయకపోవడం, ఇప్పటికీ చైనా జనాభాలో అధిక శాతం మందికి టీకాకరణ జరగకపోవడం, వాస్తవాలను బయట పెట్టకపోవడం – ఇలా చైనా చేసిన తప్పులు అన్నీ ఇన్నీ కావు. మూడేళ్ళలో మూడు ప్రధాన కరోనా వేవ్‌లు చూసిన పొరుగు దేశం భారత్ ఈ విషయంలో మెరుగ్గా వ్యవహరించింది. శాస్త్రీయ శోధనకు ప్రభుత్వ సహకారం, దేశీయ టీకాల పనితనం, దేశవ్యాప్తంగా ఉద్యమస్థాయిలో టీకాకరణ, పలు విమర్శ లున్నా కోవాగ్జిన్‌ను ప్రోత్సహించడం కలిసొచ్చాయి.హా

అయితే, మన దగ్గర కరోనా రాజకీయాలకూ కొదవ లేదు. తాజా కరోనా భయాన్ని సైతం అధికారపక్షమైన బీజేపీ రాజకీయాలకు వాడుకునేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ నేత రాహుల్ 100 రోజుల పైగా చేస్తున్న 'భారత్ జోడో యాత్ర'కు బాణం గురి పెట్టింది. విమానయానాలు సహా దేశమంతటా కరోనా నిబంధనలపై మాట్లాడని కేంద్ర వైద్య మంత్రి తీరా త్వరలో దేశ రాజధానికి చేరనున్న ప్రతిపక్ష నేత పాదయాత్రకు కోవిడ్ ప్రోటోకాల్ సాకుతో లేఖ రాయడం చిత్రమే. 'టీకాలు వేసుకున్నవారే రాహుల్‌తో యాత్ర చేయాలి, యాత్ర చేసినవారు ఐసొలేషన్‌లో ఉండా'లంటున్న పెద్దలు రాజస్థాన్, కర్ణాటకల్లో బీజేపీ యాత్రలను మాత్రం విస్మరించడమేమిటి? కేంద్రం కరోనా మార్గదర్శకాలివ్వాల్సింది యావత్ భారత్‌కే తప్ప ఒక్క భారత్ జోడో యాత్రకు కాదు.

చైనాలో విస్తృతంగా వ్యాపిస్తూ, సంక్షోభం సృష్టిస్తున్న బీఎఫ్.7 కరోనా వేరియంట్ ఇప్పటికే గుజరాత్‌లో బయటపడింది. అలాగే, టీకా వేసుకున్నా ఈ ఒమిక్రాన్ ఉప వేరియంట్ సోకడం ఆగట్లేదట. ఈ మాటలు ఆందోళనకరమే. అయితే, 2021 మధ్యలో మన దేశంలో సంక్షోభం రేపిన డెల్టా వేరియంట్‌తో పోలిస్తే, ఈ ఏడాది మొదటి నుంచి మన దగ్గరున్న ఒమిక్రాన్ ఆ స్థాయి కల్లోలం రేపలేదు.

ఆ మాటకొస్తే ఈ ఒమిక్రాన్ ఉప వేరియంట్ బీఎఫ్.7 భారత్‌లో సెప్టెంబర్ నుంచే ఉందని కథనం. మనకు సహజ వ్యాధినిరోధకతా వచ్చింది. దేశంలో పెరిగిన కరోనా వైద్య వసతుల రీత్యా మనం మరీ బెంబేలెత్తాల్సిన పని లేదు. కానీ మాస్క్‌ధారణ, గుంపులకు దూరంగా ఉండడం, భౌతిక దూరం, చేతులకు శానిటైజర్ లాంటి ప్రాథమిక జాగ్రత్తలను మళ్ళీ ఆశ్రయించక తప్పదు.

చైనా దెబ్బతో కొత్త వేరియంట్లు తలెత్తే ముప్పుంది. గతంలో చైనాలో కరోనా మొదలైనప్పుడు అలక్ష్యం చేసి, మనతో సహా ప్రపంచం పీకల మీదకు తెచ్చుకుంది. ప్రస్తుతానికి మన పరిస్థితి బాగున్నా రానున్న సెలవులు, పెరగనున్న పర్యటనలతో అప్రమత్తత కీలకం. కరోనా పరీక్షలు పెంచి, కొత్త వేరియంట్లపై కన్నేసి ఉంచాలి. కరోనా టెస్టింగ్, కేసుల ట్రేసింగ్, ట్రీటింగే ఇప్పటికీ మహా మంత్రం.

దేశంలో ప్రతి అయిదుగురిలో ఒకరే బూస్టర్ డోస్ వేయించుకున్నందున ప్రభుత్వం ప్రజల్ని చైతన్యపరిచి, ప్రోత్సహించడం అవసరం. ఏమైనా, ఒక విషయం తప్పక గుర్తుంచు కోవాలి... కరోనా కథ ఇంకా కంచికి చేరలేదు. మన జాగ్రత్తే మనకు రక్ష. ప్రమాదఘంటికలు మోగుతున్న వేళ అవసరానికి మించి సంసిద్ధంగా ఉన్నా తప్పు లేదు కానీ... అత్యవసరమైనదాని కన్నా తక్కువ సిద్ధపడితేనే తిప్పలు –అది ప్రభుత్వానికైనా, ప్రజలకైనా!

# విద్యార్థినికి ఆర్థిక సాయం




**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం ఆర్ కే జూనియర్ కాలేజ్ నందు సీనియర్ ఎం పి సి చదువుతున్న అంకం రజిని అనే విద్యార్థిని అనారోగ్యంతో విజయవాడ మణిపాల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆర్ కే సంస్థల అధినేత ఆర్ కేహాకాలేజ్ సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ బండి రామకృష్ణ (ఆర్ కే ) ఆర్ కే ఫౌండేషన్ ద్వారా 10,000 రూపాయలు, ఆర్కే కాలేజ్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ 10,000 రూపాయలు తనతో చదువుకుంటున్న ఆర్కే కాలేజ్ విద్యార్థులు 10,000 రూపాయలు మొత్తం 30,000 రూపాయలు అంకం రజిని యొక్క వైద్యానికి తమ వంతు సహకారాన్ని అంకం రజిని తండ్రి అంకం శ్రీనివాస్ కు ఆర్కే కాలేజ్ నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ కే సంస్థల అధినేత బండి రామకృష్ణ(ఆర్ కే) , కాలేజీ ప్రిన్సిపల్, అలెగ్జాండర్ , కాలేజ్ ఏవో శివరామకృష్ణ , టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్తకు సాయం



**(వి న్యూన్ మచిలీవట్నం):** మచిలీపట్నం 5 వ డివిజన్ చెందిన "తెలుగుదేశం "కార్యకర్త చెన్ను నాగేంద్రబాబు కి ఇటీవల రెండు కిడ్నీలు పాడైపోయి వారానికి మూడుసార్లు డయాలసిస్ తీసుకుంటున్నారు. ఈ విషయం ఎన్ ఆర్ ఐ అయినటువంటి చలమలశెట్టి బాలాజీ కి తెలియజేశారు. ఆయన వెంటనే స్పందించి వారికి తెలిసినటువంటి అడపాల కాశీ అన్నపూర్ణమ్మ(యూ కే) కి తెలియజేశారు. వారు ఇరువురు వారికి "జనసేన పార్టీ "ద్వారా సరిపడా నెలవారీ సరుకులను అందజేయడం జరిగింది. మూడు వేల రూపాయల నగదు ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదవ డివిజన్ ఇంచార్జ్ తరుణ్ ,వడ్డీ చిరంజీవి , విన్నకోట శ్రీకాంత్ , బొద్దుల పవన్ ,కొక్కు జగదీష్ , జన సైనికులు పాల్గొనడం జరిగింది. వారికి ప్రతినెల నెలవారి ప్రచారీ సరుకులను చలమలశెట్టి బాలాజీ "జనసేన" పార్టీ ద్వారా అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మనువాద హిందుత్వ సైద్ధాం తిక ప్రాతిపదికకు వ్యతిరేకంగా పోరాడండి!

**(వి న్యూస్ హైదరాబాదు):** సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి మొలు గూరి. సైదయ్య. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశ్వరరావు లు స్థానిక హైదరాబాదులోని మేడిపల్లి సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలనుదేశించి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత దీర్ఘకాలంగా నడుస్తున్న, అతి పెద్ద సంస్థ అయినా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశంలో ఒక హిందూ దేశంగా మార్చడానికి ఒక క్రమబద్ధమైన , స్థిరమైన పద్ధతిలో దాడి చేసే పనులల్లో బిజెపి ప్రభుత్వం నిమగ్నమై ఉందని వారు అన్నారు దీని సైద్ధాంతిక ప్రాతిపదిక దళితుల పట్ల , మహిళల పట్ల అమానుషంగా స్వేచ్ఛ స్వాతంత్రం కోల్పోయిన వారిగా వ్యవహరిస్తుంది దేశంలో ముస్లింలకు పౌరసత్వం ,మానవ హక్కులను తిరస్కరించే దిశలో ఉన్నది ముఖ్యంగా 2019 నుండి మోడీ హయాంలో భారతదేశం లో కూడా మోడీ నో మిక్స్ యొక్క క్రూరమైన తత్వాన్ని చూస్తుంది ఈరోజు అశ్రీత పక్షపాత పెట్టుబడిదారీ విధానం యొక్క భారతీయ వర్షం , అఖిల భారత స్థాయిలో కార్పొరేట్ కాషాయ ఫాసిజం పూర్తిస్థాయిలో బహుళ ఆ ఆవిష్కరణకు అంకురార్పణ చేసింది. ఈ నేడు కాషాయ నయా పాసింజర్ కింద మొత్తం సమాజాన్ని ఒక భయానక వాతావరణ పరిస్థితిని ఎదుర్కొంటున్నాము విపరీతమైన విభజన ద్వారా ,హాప్రేరేపనల ద్వారా ప్రజల మధ్య పరస్పర దేశపూరిత వాతావరణం ఏర్పడి దళితులు , మైనారిటీలు అభద్రతాభావానికి దారితీస్తుందని వారన్నారు. రాజ్యాధికారం మద్దతుతో ఆర్ఎస్ఎస్ భారతదేశంలోని అన్ని రాజ్యాంగహా,హాపరిపాలన సంస్థలను కాషాయీకరణ చేయడంతో పాటు సామాజిక జీవితంలోని ప్రతి అంశానికి దాని సామ్రాజ్యాన్ని విస్తరణ చేయడంలో విజయవంతమైందని వారన్నారు హిందుత్వ దాడి మరింత ఊపొందుకుంటుంది రెండోసారి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ని రద్దు చేయడం తద్వారా కాశ్మీరును ఒకవైపు ముక్కలుగా చేసి భారతీయ యూనియన్ లో విలీనం చేయడంతో మొదలైన పాసిస్తే ఎత్తుగడలను మోదీ ప్రారంభించారు పేరుకు మాత్రమే లౌకికవాదాన్ని ఉల్లంఘిస్తూ బాబ్రీ మసీదు స్థలంలోని రామ మందిర నిర్మాణానికి మోడీ స్వయంగా పునాది వేశారు కోవిడ్ పేరుతో దొడ్డిదారిన పౌరసత్వ చట్టాన్ని




ముస్లింలకు పౌరసత్వ హక్కుల విషయంలో వివక్షత చూపింది. తద్వారా వారిని రెండో తరగతి చేసింది. తదుపరి చర్య నూతన విద్యా విధానం ఎన్ ఈ పి 2020 ద్వారా విద్యను కాషాయీకరణ ,హాకార్పొరేట్కరణ చేయడం ప్రారంభించింది రాష్ట్రాలపై హిందూ ,హాసంస్కృతాలను అధికం చేయడం , చరిత్ర సంస్కృతిని వక్రీకరించడం , వర్గీకరణ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మిస్సందేహంగా బహుభాష బహుళ సంస్కృతి బహుళ జాతి , బహుళ మాత భారతదేశాన్ని మెజారిటీ హిందూ దేశంగా మార్చడమే వారి అజెండాగా మారింది రాయబోయే అసెంబ్లీ ఎన్నికలలో హిందూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడానికి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాశయ్య వర్గానికి రంగం సిద్ధం చేసేందుకు ఆర్ఎస్ఎస్ , బిజెపి పాలల్లో ఇటువంటి పోరాటాన్ని ప్రారంభించింది అని అన్నారు ఉదాహరణకు అక్టోబర్ చివరి వారంలో సమావేశమైన రాష్ట్ర హోం మంత్రుల సమావేశంలో నిబంధనలను ఉల్లంఘించి పాన్ ఇండియా పోలీసింగ్ ను చేయడంపై మెజారిటీ ఏజెండాను మరింత రెచ్చగొట్టడానికి మోడీషా ఇద్దరూ తమ పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నారు షెడ్యూల్లోని రాష్ట్ర జాబితా మరియు 2024 నాటికి ప్రతి రాష్ట్రంలో జాతీయ ఇంటలిజెన్స్ ఏజెన్సీ కార్యాలయాన్ని ప్రారంభించి మహాకూరమైన ఎన్ ఐ ఏ ,యూహాఏ పి ఏహాహాచట్టాలను మరింత బలోపేతం చేస్తున్నారు. తీవ్రవాదంపై పోరాటం పేరుతో ఒకే డేటా ఒకే ప్రవేశం వంటి అనేక ఆలోచనలు ఒకే దేశం ఒకే పోలీసు యూనిఫామ్ మొదలైన వాటిని కూడా ముందుకు తీసుకొస్తున్నారు. ముస్లింలను దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారు ఇప్పుడు ఈ కాషాయ దాడి శ్రేణిలో తాజాగా యూనిఫామ్ సివిల్ కోడ్ , ఆర్థికంగా బలహీనవర్గాల కంటే అగ్రవర్ణ పేదల పేరుతో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు చేర్చారు. సహజంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిశదీకరించిన రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ లక్ష్య%శీ% సామాజిక జీవితంలోని ప్రజా రంగాలలో అగ్రవర్ణాల దాడి నుండి అణగారిన వారికి కులాలను రక్షించడం కోసం ఉద్దేశించినది. అయితే డిసెంబర్ 25న అంబేద్కర్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఫాసిజం యొక్క సైదాంతిక పునాది అయినా మనస్మృతి దహనం చేసిన రోజు కాబట్టి మనువాద హిందుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ రాజకీయ ప్రచారాన్ని విజయవంతం చేయాలని అన్ని అభ్యుదయ లౌకిక ప్రజాస్వామ్య దేశభక్తి కలిగిన ప్రజలు కార్మిక వర్గం రైతులు , అణగారిన వర్గాల వారందరూ కూడా ఈ ఆర్ఎస్ఎస్ బిజెపి విధానాలను తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# తెలుగు భాష విష్కృతికి అనువాదాలు అవసరం.

**- తెలుగుజాతి ఉన్నంత కాలం భాషకు నాశనం లేదు**
**- "తెలుగు భాషకు ఆద్యులు : తెనుగోళ్ళు" గ్రంథావిష్కరణ సభలో**
**- ఆం.ప్ర. అధికార భాష సంఘం అధ్యక్షులు విజయబాబు**




**(వి న్యూన్ విజయవాడ):** గురువారం విజయవాడ తెలుగు భాష విష్కృతికి అనువాదాలు ఎంతో అవసరమని రాష్ట్ర అధికార భాష సంఘ అధ్యక్షులు పి. నొక్కి వక్కాణించారు. ఠాగూరు స్మారక గ్రంథాలయంలో గురువారం జరిగిన తెలుగు భాషకు ఆద్యులు – తెనుగోళ్ళు సంకలన గ్రంథాన్ని పి. విజయబాబు ఆవిష్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన జరిగింది. అనంతరం జరిగిన సభలో విజయబాబు మాట్లాడుతూ తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా పట్టు సాధించగలిగితే మరిన్ని తెలుగు అనువాదాలు అందుబాటులోకి రాగలవన్నారు. గతంలో పెద్దలు అనేకమంది సంస్కృతం, తెలుగు భాషలలో ప్రావీణ్యం సంపాదించబట్టే రామాయణ, మహాభారతం, భగవద్గీత లాంటి అనేక పురాణ గాథలు తెలుగు అనువాదంలో ప్రజలకు చేరువ కాగలిగాయని అన్నారు. ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు ఆంగ్లభాష కూడా తెలుగుతో పాటు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉ ందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 8వ తరగతి నుండి ఇంగ్లీషు సిలబస్‌ప్రవేశపెడుతుంటే ఆ విధానాన్ని కూడా విమర్శిస్తుండడం బాధాకరమన్నారు. అసలు కార్పొరేట్ విద్యాసంస్థలు రాకతోనే తెలుగుభాషకు విఘాతం కలిగిందని అన్నారు. భూమిపై తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుభాషకు నాశనం లేదని ప్రతి తెలుగోడి జనసత్వాలలో తెలుగు నాటుకుపోయి ఉందన్నారు. రాష్ట్ర గ్రంథలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యం ఒక్క మాతృభాషకు పరిమితం కారాదన్నారు. ఆంగ్లభాషతో ఉ పాధి అవకాశాలు ఎంతో మెరుగుపడుతున్నాయన్నారు. ప్రస్తుతం కోట్లాది రూపాయలు వెచ్చించి తెలుగు పుస్తకలు భారీఎత్తున కొనుగోలు చేస్తూ కవులు, రచయితలు, పబ్లిషర్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. గ్రంథ సంకలనకర్తలు పి.వి.ఎల్.ఎన్. రాజు, పిల్లి లక్ష్మీతులసి దంపతులు దశాబ్దకాలంపైగా ఎంత శ్రమించి తొలిగా తెలుగుభాషకుసంపూర్ణ అక్షర రూపం కల్పించి, వాక్యనిర్మాణం చేసి తొలిగా తెలుగును అధికార భాష చేసి తొలి తెలుగు శాసనం వేయించిన రేనాటిచోళ ఎరికల్ ముత్తురాజు ధనంజయుడు వెలుగులోకి తీసుకువచ్చారంటూ దంపతులను ప్రస్తుతించారు. ఈ గ్రంథంలోని అంశాలనను ఉన్నత విద్యలో పాఠ్యాంశంగా మరియు మాతృభాష దినోత్సవం రోజు ప్రభుత్వం అధికారికంగా తెలుగుభాషకు, లిపికి ఆద్యులు అయిన ఎరికల్ ముత్తురాజు ధనంజయుడిని స్మరించుకోవాలని మరియు వైఎస్సార్ కడపజిల్లాలో తొలి తెలుగు శాసనాలు ఆవిర్భవించిన కడప నగరంలో రేనాటి చోళరాజు ఎరికల్ ముత్తురాజు ధనంజయుడు కాంస్యవిగ్రహం ప్రతిష్టించవలసినదిగా సంకలన రచయితలు పివిఎల్ఎన్ రాజు, శ్రీమతి పిల్లి లక్ష్మీతులసి కోరారు. విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తొలి తెలుగు దివ్వె గౌరవ అధ్యక్షులు పరిమి రామనరసింహం అధ్యక్షతన జరిగిన సభలో డా? బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ప్రత్యేక అధికారి వెలగా జోషి, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు తదితరులు ప్రసంగిచారు. చివరగా తొలితెలుగు దివ్వె ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయరాజు వందన సమర్పణ చేశారు. ఆశీ. పూర్వక సత్కారాలు వివిధ రంగాలకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, ప్రముఖ రచయిత గుడిసేవ విష్ణుప్రసాద్, గానకోకిల కుమార సూర్యనారాయణ, తెలుగు శాఖ ఆచార్యులు వలివేటి వెంకట శివరామకృష్ణ మూర్తి, నాట్యవేద అకాడమి అధ్యక్షులు జంగం శ్రీనివాసచక్రవర్తి గార్లకు రాజు దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముత్తురాజు ధనంజయుడు మీద గేయం రాసిన గుడిసేవ విష్ణుప్రసాద్, గేయం ఆలపించిన గానకోకిల సూర్యనారాయణ గేయ ఆడియోను బ్రాహ్మణ కార్పొరేషన్ కో ఆపరేటివ్ సొసైటీ జి.ఎం. డా.కమారస్వామి ఆవిష్కరించారు.

# సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో "సెమీ క్రిస్మస్"




**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం, పరాసు పేట, సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల యందు కరస్పాండెంట్ , డీజీఎం రెవ.ఫాదర్ వల్లె. విజయ జోజిహాబాబు ఆధ్వర్యంలో "హాహాసెమీ క్రిస్మస్‌హా" వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రెవ.ఫాదర్ వల్లె. విజయ జోజిహాబాబు ఆధ్వర్యంలో రెవ.ఫాదర్ లాము. జయరాజు , మచిలీపట్నం విచారణ కర్తలుహాముఖ్య అతిథిగా హాజరై క్రిస్టమస్ సందేశం ఇచ్చారు. తల్లిదండ్రులహాహాఅసోసియేషన్ తరపున ప్రముఖ వైద్యులు డా.రామ్ ప్రసాద్ తన సందేశాన్ని ఇచ్చారు.విద్యార్థిని, విద్యార్థులు సాం కృత్తిక కార్యకమాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు ,స్థానిక ప్రజలు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ షిబ్బిహాఆంటోనీ, వైస్ ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ లిస్సిహామాత్యులు , ఉపాధ్యాయుల తరపున మేరి సుజన్‌హాఆధ్వర్యంలో జరిపారు. విజయలక్ష్మి ఉ పాధ్యాయు కార్యదర్శి వందన సమర్పణ తో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఏ ఐ సి సి సభ్యులు మువ్వల యోహాన్, కార్రే. ఫ్రాన్సిస్ కూడా హాజరయ్యారు.

# ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**(వి న్యూస్ మచిలీపట్నం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి ఎస్ ఎస్ డి సి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్ కలిసి ఇంటర్మీడియట్ బోర్డ్ వారి సహకారంతో "హెచ్ సి ఎల్ టెక్ బీ కెరీర్ ప్రోగ్రాం" ద్వారా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.23–%ణవఎ%–2022 శుక్రవారం ఉదయం 10 గంటలకు మచిలీపట్నంలో ని "లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. భారతదేశపు అతిపెద్ద ఐటీ కంపెనీలలో ఒకటైన హెచ్ సి ఎల్ తో అనుబంధం పొందడానికి ఇది ఉత్తమ అవకాశమని అన్నారు. ఈ హెచ్ సి ఎల్ టెక్ బీ ప్రోగ్రాం కు, 12వ తరగతి లో మాథ్స్ లేదా బిజినెస్ మాథ్స్ లో 2021 లేదా 2022 లో 60 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణతతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అభ్యర్థులు, ఐటి రంగంలో తమ కెరీర్ను ప్రారంభించాలని కోరుకునే విద్యార్థుల కొరకు రూపొందించిన "హెచ్ సి ఎల్ ఎర్లీ ట్రైనింగ్ ప్రోగ్రాం " కు అర్హులని, ఈ ప్రోగ్రాం లో నమోదైన విద్యార్థులకు క్లాస్ రూమ్ ట్రైనింగ్ అండ్ ఇంటర్న్షిప్ (6–12 నెలల ట్రైనింగ్) ఉ ంటుందని, ఇంటర్న్షిప్ సమయంలో విద్యార్థులకు రూ. 10,000 స్టైఫండ్ ఇవ్వబడుతుందని, ట్రైనింగ్ అండ్ ఇంటర్న్షిప్ విజయవంతంగా పూర్తి చేసిన తరువాత, అభ్యర్థులు హెచ్ సి ఎల్ ఫుల్ టైమ్ జాబ్ ను పొందుతారని, వారిక సంవత్సరానికి రూ. 1.7 – 2.2 లక్షల ప్రాథమిక వేతనాన్ని పొందుతారని తెలిపారు. అలాగే, అభ్యర్థులు ఇంటర్మీడయట్ అర్హతతో మిగిలిపోకుండా,హెచ్ సి ఎల్ వారు అభ్యర్థుల ఉన్నత విద్యలో సహకారం అందిస్తారని,హెచ్ సి ఎల్ సంస్థ, 3 విశ్వవిద్యాలయాలైనహాబిట్స్ పిలానీ, సస్త్ర ,అమిటీహాహా తో అనుబంధం కలిగివుందని, ఈ విశ్వవిద్యాలయాల ద్వారా అభ్యర్థులు ఉన్నత విద్యను పొందవచ్చుని, వీటి కొరకు ఆర్థికంగా కూడా హెచ్ సి ఎల్ సహకారాన్ని అందింస్తుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తూ, ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు సదరు ఇంటర్వ్యూలకు పూర్తి బయోడేటా ఫోరమ్ తో పాటు ఆధార్ మరియు సర్టిఫికెట్స్ తో సహా ది.23– డిసెంబర్ –2022 శుక్రవారం ఉదయం 10 గంటలకు మచిలీపట్నంలోని "లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు" రావాలని తెలిపారు. వివరాల కొరకు 94404 44033, 99664 89796 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# మానవ జీవన మనుగడలో ప్రతి ఒక్కటి గణితంతో ముడిపడి ఉంది

## - గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు




**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** బాపులపాడు మండలం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అనితశ్రీ మాట్లాడుతూ భారతదేశం గణితంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందడానికి కారకులు శ్రీనివాసరామానుజన్ అని అయన పుట్టినరోజు వేడుకని జాతీయగణిత దినోత్సవముగా జరుపుకుంటున్నామని ప్రతి యొక్క విద్యార్థి గణితంలో రాణించినట్లయితే మంచి భవిష్యత్ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా గణిత అంశాలపై క్విజ్ పోటీలు, ముగ్గులతో గణితం, పాటలలో గణితం అంటూ వివిధ అంశాలలో విశేషంగా పోటీలు నిర్వహించడం ఆకట్టుకున్నాయి. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ రమణగోపాల్ మాట్లాడుతూ గణితం యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ రత్నగర్భ, వేదభూమి మన భారతదేశమని ఇటువంటి మన దేశంలో మహోన్నత వ్యక్తి మేధావి శ్రీనివాసరామానుజన్ జన్మించడం భారతదేశం యొక్క అదృష్టమని, మీరందరు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని గణితంలో రాణిస్తూ దేశానికీ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ఫీజికల్ డైరెక్టర్ ఆర్. అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరికి జాతీయ గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా వీరవల్లి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందచేసిన నందమూరి సీతారామయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. క్విజ్ పోటీలలో శ్రీనివారామానుజన్ టీం (బి. అఖిల్, జి భార్గవి, బాలు, జి. మణికంఠ, రాజీవ్ )మొదటి బహుమతి, గణిత ముగ్గులలో సీనియర్స్ విభాగంలో పి. కృష్ణవేణి 10 వ తరగతి విద్యార్థి మేజిక్ స్క్వేర్ అనే ముగ్గుతో గణితం యొక్క ఆవశ్యకతను తెలిపే కాన్సెప్ట్ తో న్యాయ నిర్ణేతలను సైతం ఆకట్టుకునేలా చేయడం విశేషం. జూనియర్, సబ్ జూనియర్ విభాగలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని తల్లితండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలి - హనుమాన్ జంక్షన్ ఎస్.ఐ వాసా వెంకటేశ్వర రావు



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని జీవితం లో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, తల్లితండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకు రావాలని హనుమాన్ జంక్షన్ ఎస్.ఐ వాసా వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం ప్రాముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయులు కె. సరిత, పి. సుశీల, జె. మురళి పర్యవేక్షించిన ఈ కార్యక్రమనికి ముఖ్య అథితిగా హనుమాన్ జంక్షన్ ఎస్ఐ వి. వెంకటేశ్వరావు హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ఏర్పాటు చేయబడిన మాథ్స్ ఎక్స్పో ను, స్టడీ ప్రాజెక్టు సందర్శించి వారిని అభినందించారు. సందర్శించారు. మన జీవితంలో ప్రతి విషయం గణితంతో ముడిపడి ఉన్నాదని, విద్యార్థిని విద్యార్థులు గణితంలో తర్కికా శక్తిని పెంపొందించుకోవాలని సూచిస్తూ, శ్రీనివాసరామానుజన్ గణితశాస్త్రంలో చేసిన పరిశోధనలను విద్యార్థులకు ఎస్.ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. వి నాగేశ్వరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, సత్యనారాయణ, గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శులు బి. సత్యవతి, ఎమ్. గీతకుమారి, డి. భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాస్టర్ పి.మహేష్ ను సన్మానిస్తున్న డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి

### - న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం - డిప్యూటీ మేయర్, మైనారిటీ అధికారులు..
### - సేవకు అంకితం పాస్టర్ మహేష్ కుటుంబం
### - సీఎం దృష్టికి తీసుకొనిపోయి చర్చి నిధులు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కు వినతి..




**(వి న్యూస్ కడప):** కడప నగరం సెమీ క్రిస్మస్ వేడుకల్లో 48 డివిజన్ కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్ కుటుంబంతో కలిసి కుల మతాలకు అతీతంగా పేదలకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ డిప్యూటీ మేయర్ బండి నిత్యా నందరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ అధికారులు అర్.వి.కృష్ణ కిషోర్, సుపర్నెట్ మధు సుధన్, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్ డేవిడ్, జూనియర్ అసిస్టెంట్ ఖరిముల్ల, రియాజ్, మస్తాన్ వలీ వీరు మహేష్ ను శాలువా పూల గుచ్చంతో ఘనంగా సత్కరించారు. వీరు మాట్లాడుతూ యేసు క్రీస్తును మార్గదర్శిగా చేసుకొని ఆధ్యాత్మిక బోధనలతో బాగంగా వీరి కుటుంబం పేదవారి మధ్య సమాజ సేవలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తూ చెడు వ్యసనాలలో వున్న యువతను మంచి మార్గం వైపునకు నడిచేలా పాస్టర్ పి.మహేష్ నిత్యము దైవ సేవలో తరిస్తున్న తీరు ఆదర్శనీయమన్నారు. వీరిని ప్రభుత్వం గుర్తించి న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ పాస్టర్ పి.మహేష్ సేవలు అందిస్తున్న ప్రాంతంలో చర్చి భవనానికి మైనారిటీ నుంచి నిధులు మంజూరైతే కృపా కాలనీ, బుడగజంగం కాలనీ, లోహియా నగర్, రామరాజు పల్లి ఈ ప్రాంతంలో ఇంకా మరెన్నో సేవలు అందించుటకు కృషి చేస్తారని తెలియ పరిచారు. పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ గతంలో ఎంతో మంది పాలకులు పాలించినప్పటికి ఏ ప్రభుత్వము పాస్టర్లను గుర్తించలేదని ఈ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వము అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పాస్టర్లకు కూడా గౌరవ వేతనం ఇస్తూ, సన్మానించడం చాలా సంతోషకరమన్నారు. సీఎం దృష్టికి తీసుకొనిపోయి కృపా కాలనీ లో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ చర్చి భవనాన్ని మైనారిటీ నిధుల ద్వారా నిర్మించగలరని జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మను కోరుకుంటూ వినతి పత్రాన్ని అందించగా ఆయన సంబంధించిన అధికారులకు అర్జిని పంపించడం జరిగింది. అనంతరం ప్రజల క్షేమం కొరకు, రాజుల కొరకు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సన్మాన గ్రహీతలు ఫాదర్ అబ్రహం, బిషప్ డానియలు, విజయ భాస్కర్, షడ్రక్ రాజు, బి.ప్రభు దాస్, పి.మహేష్ తో పాటు వాలంటీర్ పి.రవితేజ అనేక మంది భక్తులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# రేమల్లె ఉన్నత పాఠశాలలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు




**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** హొబాపులపాడు మండలం రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు డి. ఝాన్సీ రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గణిత నమూనా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. గణిత ఉపాధ్యాయురాలు కే. వెంకట కుమారి విద్యార్థులు చేత కృత్యాధార గణిత నమూనాలను, గణిత ఆకారాలను, విభిన్న సూత్రాల సమాచారాన్ని చార్టుల రూపంలో ప్రదర్శించి విద్యార్థుల్లో ఉన్న గణిత సమాచారాన్ని ప్రదర్శింప చేశారు. ఉపాధ్యాయురాలు టీవీ శ్రీ లక్ష్మీ వివిధ రకాల గణిత ఆకారాలు, స్థూపం శంకు కోణాలు రకాలు, వివిధ చతుర్భుజ రకాలు తదితర గణిత విధానాలను తెలియజేసే పరిక్రియల ఆకారాలను, పైథాగర సిద్ధాంతం వంటివి విద్యార్థుల చేత చేయించి ప్రదర్శించారు. నేటితరం విద్యార్థులకు గణితం ఆవశ్యకత చతుర్విధ పరిక్రియలు పాఠశాల దశల నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని, తద్వారా మంచి మార్కులు ఉన్నత స్థితికి ప్రతి ఒక్కరు చేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు డి ఝాన్సీరాణి విద్యార్థులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగవల్లులు, వక్రత్వ పోటీలు, గణిత నాటికలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు డి. భాస్కరరావు, డి. రవి కిషోర్ కిషోర్, టి. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మూడు భాషల" ఫార్ములాతో ప్రజల్లోకి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే రావి

### - హిందీ, ఇంగ్లీష్, తెలుగులో మాట్లాడుతూ ప్రజలతో మమేకం
### - గుడివాడలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనూహ్య స్పందన
### - రావికి బ్రహ్మరథం పడుతున్న నియోజకవర్గ ప్రజలు



**(వి న్యూస్ గుడివాడ):** గుడివాడ నియోజకవర్గంలో మూడు భాషల ఫార్ములా వర్కవుట్ అవుతోంది. వినూత్న తరహాలో ప్రజల్లోకి వెళుతున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అనుకున్న లక్ష్యం నెరవేరుతున్నట్టుగానే కన్పిస్తోంది. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అనర్గళంగా మాట్లాడుతూ ప్రజలతో మమేకమవుతున్న రావి విమర్శకుల ప్రశంసలను సైతం అందుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రావి నాయకత్వంలో గుడివాడ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కార్యక్రమం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనూహ్య స్పందన వస్తోంది. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టే లక్ష్యంతో రావి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎంబీఏ వరకు చదువు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని హైదరాబాద్ లో నివశించడం వంటి కారణాలు రావిని పలు భాషల్లో రాణించేలా చేశాయి. మరోవైపు అయన రాజకీయాల్లో కూడా కొనసాగుతుండడం వల్ల ప్రజాసమస్యలను తెలుసుకునే మార్గం సులువైంది. ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలంటే ఎవరికి వచ్చిన భాషలో వారికి అర్థమయ్యేలా చెబితేనే ప్రయోజనం ఉంటుందని రావి భావించారు. గుడివాడ నియోజకవర్గంలో ఉండే ముస్లిం మైనార్టీలు, ఇతర రాష్ట్రాల నుండి పనుల నిమిత్తం వచ్చి నివశిస్తున్న, స్థిరపడిన వారితో హిందీలో, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు, ఉన్నతాధికారులు, ఇతరులతో ఇంగ్లీష్ లో, స్థానికులతో వారికి తెలిసిన తెలుగులో మాట్లాడుతూ రావి అందరినీ ఆకర్షిస్తున్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషల్లో రావి మాట్లాడుతుండడంతో అన్నివర్గాల ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలా ప్రజాసమస్యలన్నీ పూర్తిస్థాయిలో తెలుసుకునే అవకాశం తెలుగుదేశం పార్టీకి లభించింది. ఈ విధంగా గుడివాడ నియోజకవర్గంలోని సమస్యలన్నీ తెలుగుదేశం పార్టీ దృష్టికి వస్తుండడంతో వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో రావి నిమగ్నమయ్యారు. దీనివల్ల రావికి గుడివాడ నియోజకవర్గంపై మంచి పట్టు లభిస్తుండడంతో పాటు ప్రజలతో కూడా మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడుతున్నాయి. ఇదిలా ఉండగా రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బాధ్యతలను రావి సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ వస్తున్నారు. గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయడంతో క్యాడర్ కూడా ఉత్సాహంగా పనిచేస్తోంది. రావి నాయకత్వంలో ఇంతకు ముందు నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ ను రావి సద్వినియోగం చేసుకుంటూ ప్రజల్లోకి మరింతగా దూసుకువెళ్తున్నారు. తాజాగా నిర్వహిస్తున్న "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం అంతకు మించిన స్థాయిలో స్పందన వస్తోంది. రావి కూడా ఇంతకు ముందెన్నడూ లేని విధంగా ఎంతో కసితో పార్టీని నడిపిస్తున్నారు. నిత్యం చంద్రబాబుపై దుర్భాషలను ఎక్కిపెడుతున్న ఎమ్మెల్యే కొడాలి నానికి చెక్ పెట్టడంపైనే రావి దృష్టి పెట్టినట్టుగా తెలుస్తోంది. అవకాశం దొరికినప్పుడల్లా ఎమ్మెల్యే కొడాలి నానిపై విమర్శల బాణాలను వదులుతున్నారు. మరోవైపు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూనే ఎంతో సంయమనంతో పార్టీని ముందుకు నడుపుతున్న తీరుకు అధిష్టానం రావికి మంచి మార్కులే వేసిందని టీడీపీలో ప్రచారం జరుగుతోంది.


## V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**LOANS**
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..**
సంప్రదించండి 9848667347

**LOANS**
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**LOANS**
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ప్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం







**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబానకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

**శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము**
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

**రత్నం కంప్యూటర్స్**
వేసవి ప్రత్యేక కంప్యూటర్ కోర్సులు
20సం॥ల అనుభవం గల కంప్యూటర్ శిక్షణ సంస్థ. డైరెక్టర్ చే నడపబడు సంస్థ. మావద్ద ప్రత్యేక శ్రద్ధతో కంప్యూటర్ కోర్సులు నేర్పబడును.
M.S. OFFICE
D.T.P., TALLY.ERP9., INTERNET - CONCEPTS HARD WARE
ఉదయం8గం॥ల నుండి రాత్రి 8 గం॥ల వరకు పిల్లలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు.
కంప్యూటర్ హార్డ్‌వేర్ చేయబడును. నేర్పబడును
రత్నంకంప్యూటర్స్ జవ్వారుపేట, వాణిహాస్పటల్ ఎదురుగా.మచిలీపట్నం. సంప్రదించండి: 9885789811

**మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం**
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

# కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషాకు సమన్లు జారీ




శ్రీ పి . రంజిత్ బాషా
జిలా కలెకర్

**(వి న్యూస్ విజయవాడ):** కృష్ణాజిల్లా, నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని వైద్య ఆరోగ్యశాఖ మాజీ ఉద్యోగి తెలుపు రేషన్ కార్డు పొందిన విషయమై సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు తగిన క్రిమినల్ చర్యలు తీసుకునే విషయమై నివేదిక సమర్పించనందుకు గానూ, కృష్ణాజిల్లా కలెక్టర్ పి . రంజితాభాషాకు రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డి ఉత్తర్వులు మేరకు సమన్లు జారీచేశారు. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ పేర్కొన్నారు. నందిగామకు చెందిన వైద్యఆరోగ్య శాఖ మాజీ ఉద్యోగి నిబంధనలకు విరుద్ధంగా తెలుపు రేషన్ కార్డు కు పొంది ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకున్నందుకుగానూ రాష్ట్ర లోకాయుక్తకు 2020 వ సంవత్సరంలో ఫిర్యాదు నమోదు కాబడినది. ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ మార్చి, 2020 లో ఈ ఫిర్యాదును దాఖలు చేయడం జరిగింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులు, రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ బి.సుభాషణ్ రెడ్డి ఉత్తర్వులు మేరకు అర్హత లేనివారు నిబంధనలకు విరుద్ధంగా తెలుపు రేషన్ కార్డు పొందితే, ఆ నిధులను తిరిగి రాబట్టి, రేషన్ కార్డు పొందినవారిపై క్రిమినల్ కేసును, రేషన్ కార్డు ను మంజూరు చేసిన తహశీల్దారుపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సివుంది. క్రిమినల్ కేసు నమోదు విషయమై చర్యలు తీసుకోనందుకు కృష్ణాజిల్లా కలెక్టర్ కు లోకాయుక్త సమన్లు జారీ చేయటం జరిగిది. డిసెంబర్ 12న కృష్ణాజిల్లా కలెక్టర్ హాజరు కావల్సివుంది కాగా ఈ కేసు ప్రస్తుతం జిల్లాల పునర్విభజన ప్రకారం ఎన్.టి.ఆర్ జిల్లాకు బదిలీ కాబడింది. కాగా నందిగామ తహశీల్దారు, నందిగామ సబ్ ఇనస్పెక్టర్లను 4 రోజుల్లో నివేదిక సమర్పించాల్సిందిగా ఎన్.టి.ఆర్.జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఉత్తర్వులు జారీచేశారు.

# బిఐఎస్ ప్రమాణాలపై అధికారులకు అవగాహన కార్యక్రమం






**(వి న్యూస్ మచిలీపట్నం):** జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు (18 డిసెంబర్ 2022 నుండి 24 డిసెంబర్ 2022 వరకు)లలో భాగంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గురించి అవగాహన కార్యక్రమము గురువారం కలెక్టరేట్ లో స్పందన మీటింగ్ హాలులో నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో భారత ఆహార వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విభాగం ద్వారా భారతదేశంలో వస్తుఉత్పత్తి వినియోగానికి విజయవాడ సంబంధించి పాటించవలసిన ప్రమాణాలు గురించి బిఐఎస్ సైంటిస్ట్-ఎఫ్/సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ ఎం.ఎ.జె. వినోద్ మరియు సైంటిస్ట్-డి/జాయింట్ డైరెక్టర్ వి. సాయికుమార్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బీఐఎస్ సర్టిఫికేషన్ యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత వివరిస్తూ దేశ వ్యాప్తంగా వ్యవసాయ, పరిశ్రమలు వంటి వివిధ రంగాలలో తయారయ్యే వస్తు విభాగాలకు బీఐఎస్ జారీచేయు నాణ్యతా ప్రమాణాల కోడ్స్ గురించి వివరించారు. బీఐఎస్ సర్టిఫికేషన్ మార్క్స గురించి విశదీకరించారు. బంగారం, వెండి నాణ్యతా ప్రమాణాలకై కేటాయించు హాల్మార్క్‌హౌగురించి వివరించారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో 21,675 ఉత్పత్తులను బీఐఎస్ నాణ్యతా ప్రమాణాల పరిధిలోకి తెచ్చినట్లు, దేశ వ్యాప్తంగా 1107 ఉత్పత్తులకు బీఐఎస్ సర్టిఫికేషన్ జారీ చేయగా, తప్పనిసరి సర్టిఫికేటన్ కింద 459 ఉత్పత్తులకు సర్టిఫికేషన్ జారీ చేసినట్లు, వస్తు తయారీ కి సంబంధించి ఇప్పటిదాకా సుమారు 40 వేల లైసెన్సు జారీ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థల అనుసంధానంతో బీఐఎస్ దేశంలో వివిధ రంగాలలో దిగుమతి అయ్యే వస్తువులు, పరికరాలకు నాణ్యతా ప్రమాణాలకు అనుసంధానంగా బీఐఎస్ పనిచేస్తుందన్నారు. బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా వివిధ వస్తు ఉత్పత్తిదారులు లైసెన్సులు మంజూరుకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకునే సౌలభ్యం బిఐఎస్ కల్పించిందని, ధరఖాస్తు చేసుకున్న 30 రోజులలోగా లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందని, అయితే నిర్దిష్ట కాలానికి రెన్యువల్ చేయించుకోవలసిన అవసరం ఉంటుందని తెలిపారు. బిఐఎస్ లైసెన్సు లేకుండా వివిధ ఉత్పత్తులు తయారు చేయకూడదని, వివిధ వస్తువులపై ప్రమాణాలు పాటించని తయారీదారులు ఉత్పత్తులు సీజ్ చేయడం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముడా విసి బి. నారాయణరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి వెంకట్రావు, జిల్లా పంచాయితీ అధికారి నాగేశ్వరనాయక్, జిల్లా ఉద్యానశాఖాధికారి జె. జ్యోతి, సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి సరస్వతి, డిఆర్ డిఏ పిడి పియస్ఆర్ ప్రసాద్, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది

## రైతుల పరిస్తితి దయనీయం- పరదాల చాటున పరిపాలన ఎంతకాలం చేస్తారు - మిత్రపక్షలతో కలిసి ప్రజా ఉద్యమం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**(వి న్యూస్ చల్లపల్లి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామికమైన, దుర్మార్గమైన పాలన కొనసాగుతోందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని రాబోయే రోజుల్లో దీనిని ఎదుర్కోవటానికి ఇతర ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కలుపుకొని ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. చల్లపల్లిలోని చండ్ర రాజేశ్వరరావు వికాస్ కేంద్రంలో గురువారం సిపిఐ కృష్ణాజిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామకృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను అంచనా వేయటంలో క్రింది స్థాయి అధికారులు నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు అందరూ వైఫల్యం చెందారని విమర్శించారు. పండించిన ధాన్యానికి తరలించేందుకు కనీసం దాన్యం సంచులను కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఆర్బీకేలు ఉన్నాయని దుయ్యబట్టారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆక్వా రైతులు కూడా క్రాప్ హాలిడే ప్రకటించే స్థాయికి రావటం ప్రభుత్వ పనితీరుకు నిదర్శమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులాగే రైతాంగం పరిస్థితి కూడా అధోగతి పాలయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమయంలో రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచిన వేయించి రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

**పరదాల చాటున పరిపాలన ఎంతకాలం చేస్తారు?**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకు రావడానికి పరదాలు అడ్డుకట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని రామకృష్ణ ఎద్దేవా చేశారు. తాడేపల్లి పాలస్కే పరిమితమైన ముఖ్యమంత్రి ఆ పార్టీ నాయకుల పిల్లల పెళ్లిళ్లకు తప్ప మరే ఇతర ప్రజా కార్యక్రమాలకు హాజరు కాకపోవటం సిగ్గుచేటని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి స్థాయి నుండి మున్సిపల్ కార్పొరేటర్ స్థాయి వరకు అందరూ మీ మనుషులే విజయం సాధించిన ప్రజల్లోకి రావడానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఎంటీయూ 1081 రకాన్ని ఏ-వన్ గ్రేడ్ గానే కొనసాగించాలి సిపిఐ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఏవివి ప్రసాద్ మాట్లాడుతూ ఎంటియు 1081 రకం వరి ధాన్యాన్ని గ్రేడ్ 2గా పరిగణించడం వల్ల రైతులు నష్టపోతున్నారని పై కనుక ఆ వరి రకాన్ని %ఖ%1 గ్రేడ్గా పరిగణించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లతో అధికారులు కుమ్మక్కయి రైతులను మోసం చేస్తూ వారిని నిలువున ముంచుతున్నారని ఆరోపించారు. వర్షాలకు దెబ్బతిన్న, రంగు మారిన దాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మినుము, మొక్కజొన్న, పెసర వంటి విత్తనాలను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు, జిల్లా రైతు సంఘం నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, జిల్లా సహాయ కార్యదర్శి ఆదాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్తమస్ వేడుకలు



**(వి న్యూస్ మచిలీపట్నం):** వైస్ మెన్ క్లబ్ బ్రహ్మ సమాజం సంయుక్త ఆధ్వర్యంలో సెమీ క్రిస్తమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభకు వైస్ మెన్ రీజినల్ డైరెక్టర్ డా ఉడత్తు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్త లింగం మోసెస్ మాట్లాడుతూ క్రిస్తు బోధనలు అందరికి ఆచరణ యోగ్యత కలవన్నారు. ముఖ్య అతిధి ఉడత్తు కౌషిక్ గుప్త మాట్లాడుతూ వైస్ మెన్ బ్రహ్మ సమాజం చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వని మరిన్ని సేవకార్యక్రమాలు చేపట్టి సమాజానికి మేలు చేయాలనీ కోరారు హోమ్ అఫ్ హోప్ విద్యార్థినిలు చక్కని నృత్య ప్రదర్శన చేసి సభికులను అలరించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ పీర్, చిలుకోటి ప్రసాద్,కొండా ప్రసాద్, కారుమూరి రాజేంద్ర ప్రసాద్, తాడేపల్లి విజయ లక్ష్మి నంబూరి చలపతి రావు తదితరులు ప్రసంగించారు ముఖ్య అతిధులను దుశ్శాలువాలు దండలు కండువాలతో సత్కరించారు.

# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



**(వి న్యూస్ చేబ్రోలు):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈసీఈ విభాగానికి చెందిన కుర్రా అనిల్ కుమార్ అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ శుక్రవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కార్యాలయం తెలిపింది. " డిజైన్ అండ్ అనాలిసిస్ ఆఫ్ రిలియబుల్ డిలే బేస్డ్ పీయూఎఫ్ ఆర్కిటెక్చర్స్ ఫర్ అథెంటికేషన్ " అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపింది. ఈ విద్యార్థికి యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈసీఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్.ఉషారాణి గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. ప్రస్తుతం సమాజంలో ఉన్న నకిలీ ఎలక్ట్రానిక్స్ పరికరాలను అతి సులభంగా గుర్తించడంలో ఈ విదార్థి చేసిన పరిశోధన ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఈ పరికరాలను అతి సులభమైన సూక్ష్మ పరికరాలుగా తయారుచేయవచ్చు. ఈ విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 6 స్కూపస్ జర్నల్ పబ్లికేషన్స్, 1 ఎస్‌సీఐఈ, 4 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన కుర్రా అనిల్ కుమార్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# సాయి గౌతమ్ స్కూల్‌లో ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు



**(వి న్యూన్ హనుమాన్ జంక్షన్):** హనుమాన్ జంక్షన్ లోని స్థానిక సాయి గౌతమ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సెమిక్రిస్మన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ వేడుకలో పాఠశాల కరెస్పాండంట్ అడపా అంజిబాబు మాట్లాడుతూ ముందుగా చిన్నారులకు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అందరికి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తధానంతరం ఆహ్లాదకరంగా విద్యార్థులు సెమిక్రిస్మస్ వేడుకలో భాగంగా సంగీత నృత్యలు ప్రదర్శించారు. చిన్నారులు కేరింతలు కొడుతూ సంతోషంగా ఈ సెమిక్రిస్మస్ వేడుకలో పాలుపంచుకున్నారు. ప్రముఖ పాస్టర్ మిరియాల జయరాజు యేసయ్యా ప్రేమస్వరూపి ప్రేమను ఈ లోకములో శాంతిని సమాధానాన్ని వెదజల్లాడానికే ఆ దేవుడు బాల యేసుగా ఈ లోకంలో జన్మించారని క్రిస్మస్ ప్రత్యేక సందేశాన్ని అందించారు. మిరియాల జయప్రసాద్, ఇమ్మనేయులు క్రిస్మస్ యొక్క గొప్పతనమును విద్యార్థులకు తెలియచేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ దుట్టా శివన్నారాయణ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం యేసుక్రీస్తు జన్మించారని, ప్రతి యొక్కరు మంచి మనస్సుతో సమాజంలో ఉన్నతంగా మెలగాలని తెలుపుతూ విద్యార్థులకు ఆశిషులు అందిస్తూ ఇంత మంచి ఏర్పాట్లు చేసి అందరిని దగ్గరికి చేర్చి సంతోషాన్ని అందరికి పంచిన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# దివ్యాంగులకు అన్నదానం




**(వి న్యూస్ తిరువూరు):** యన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణ వాస్తవ్యులు శ్రీ గథం వెంకటేశ్వర రావు ,బీజేపీ 20 వ వార్డు మహిళా మోర్చా అధ్యక్షురాలు గంధం వెంకట రమణ దంపతుల కుమారుడు ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న స్ఫూర్తి తో తన వంతు కర్తవ్యం గా తిరువూరు పట్టణంలో ఉన్న స్వచ్ఛంధ సేవా సంస్థ వారి భగవాన్ శ్రీ రమణ మహర్షి అంధులు వికలాంగులు వృద్దులు అనాథ బాలల సేవా ఆశ్రమం లోని దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు వారికి ఆశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .

# అగ్ని ప్రమాద బాధిత చిన్నారులకు పరామర్శ..



**(వి న్యూస్ కైకలూరు)**: స్థానిక మండల పరిధిలోని నత్తగుల్లపాడు గ్రామం నందు, గురువారం సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా వంట గ్యాస్ లీక్ అయి పలువురు చిన్నారులు అగ్ని ప్రమాదానికి గురై, గాయాల పాలయ్యారు. ఈ సందర్భంగా గాయాల పాలైన చిన్నారులను, స్థానిక వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముంగర నరసింహారావు గురువారం మధ్యాహ్నం, నత్తగుల్లపాడు లోని వారి వారి నివాసం వద్ద వారిని పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పలు జాగ్రత్తలను సూచించడమే కాకుండా, తాను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని, మీకు తదుపరి ఎటువంటి అవసరం వచ్చినా తనను సంప్రదించవచ్చునని, వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు కొండలు మరియు పలువురు వైసీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279